


# కరపత్రం

SINCE 2014

సోమవారం జూలై 28 2025 | సంపుటి :0 | సంచిక :283 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



యూరియా విషయంలో ఆందోళన వద్దు

# యూరియా కొరత లేదన్న భట్టి విక్రమార్క.

- గిరిజనులకు ఉచిత సోలార్ పంపులు, డ్రిప్‌లు.
- రూ.12,600 కోట్లతో ఇందిరా సౌరవికాసం పథకం.
- ఆగస్టులో చేప పిల్లల పంపిణీ.
- విద్యార్థుల కోసం వైద్య శిబిరాలు.
- రెవెన్యూశాఖ అవకతవకలపై కఠిన చర్యలు.
- శ్రావణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు.
- ఆసుపత్రుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు.


2 లో

## తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్న వాకిటి శ్రీహరి.
## రైతులకు యూరియా అందుబాటులో ఉందన్న తుమ్మల.

కొత్తగూడెం:
రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా సౌరవికాసం పథకం ద్వారా గిరిజన రైతులకు సోలార్ పంపులు, డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు ఉచితంగా అందిస్తామని... మూడేళ్లలో ఇందుకోసం రూ.12,600 కోట్లు వెచ్చిస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ యూరియా కొరత ఉన్నట్టు జరిగే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు.

## కేటీఆర్‌పై సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు వాస్తవమే

### - కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్:
భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై భాజపా ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు వాస్తవమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. సీఎం రమేశ్ సవాల్‌కు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. వారిద్దరి మధ్య బహిరంగ చర్చ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. "కేటీఆర్‌తో చర్చకు సీఎం రమేశ్‌ను నేను తీసుకొస్తా. బహిరంగ చర్చకు తేదీ, సమయం కేటీఆర్ చెప్పాలి. భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీ, అవినీతి పార్టీ అని ఎన్నో సార్లు చెప్పాం. ఆ పార్టీని భాజపాలో చేర్చుకునే ప్రసక్తే లేదు. ప్రధాని మోదీ నిజామాబాద్ సభలో ఇదే చెప్పారు" అని బండి సంజయ్ అన్నారు.

## అన్నీ ఆలోచించే భాజపాకు రాజీనామా చేశా

### - ఎమ్మెల్యే రాజాసింగ్



హైదరాబాద్:
తాను అన్నీ ఆలోచించే భాజపాకు రాజీనామా చేశానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. భాజపాలో తిరిగి చేరేందుకు తాను ప్రయత్నిస్తున్నట్లు.. కార్యకర్తల బృందాన్ని రాష్ట్ర కార్యాలయానికి పంపినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు."నా రాజీనామా వెనుక ఏ కుట్రా లేదు. ఎవరితో పార్టీకి నష్టం జరిగిందో అధిష్ఠానానికి చెప్పాలనుకున్నా. లక్షలాది మంది భాజపా కార్యకర్తలు పార్టీ కోసం జీవితాలను త్యాగం చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా నాకు ఫోన్ చేయలేదు. ఆయన ఫోన్ చేసేంత పెద్దవాడిని నేను కాదు. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఒక ఫైటర్ కావాలి" అని రాజాసింగ్ అన్నారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యాక మన కష్టాలు తీరుతాయి - కేటీఆర్



హైదరాబాద్:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యాక కష్టాలు పోతాయని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మాట్లాడారు. 'తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది. ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదు. కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యాక మన కష్టాలు తీరుతాయి. పలు పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్.. బీజేపీలో కలుస్తుందని ఏదోదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఎక్కడికి పోదు.. తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటది. ఎవ్వరితో కలిసే కర్మ మనకు లేదు. ప్రభుత్వాన్ని నడపడానికి లంకెబిందేలు, గల్ల పెట్టెలో పైసలు కాదు..దమ్ముండాలి. ప్రభుత్వాన్ని నడిపెటోడు మొగోడైతే.. నడిపేటోనికి దమ్ముంటే పనైతది.కరోనా సమయంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సంక్షేమ పథకాలు నడిపిన మొగోడు కేసీఆర్' అని అన్నారు.



2 లో

## మాపై కోపముంటే జైల్లో పెట్టండి.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు

### - హరీశ్‌రావు

నాగర్‌కర్నూల్:

## మా పార్టీలో ఎడబాటు లేదు.. - తడబాటు లేదు'



2 లో

వరంగల్ :
సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ యాత్ర హాఫ్ సెంచరీ దాటిందని చమత్కరించారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఈ రోజు(ఆదివారం. జూలై 27) వరంగల్ పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడిన కవిత.. 'ఆగస్టు 6 జయశంకర్ సర్ పుట్టినరోజున తెలంగాణ జాగృతి వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తాం.

## తెలంగాణలో భాజపా ఒంటరిగానే పోటీ

### - రామచందర్‌రావు



హైదరాబాద్:
తెలంగాణలో భాజపా ఎప్పటికీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సింగిల్‌గానే బరిలో ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల అనారోగ్య పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. హాస్టళ్లలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం లేదని.. కలుషిత ఆహార ఘటనలపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సూర్యాపేటలో బంగారం చోరీ ఘటన.. మహిళ అరెస్ట్




సూర్యాపేట :
ఈనెల 21న సూర్యాపేటలో జరిగిన బంగారం చోరీ ఘటనలో ఒకరిని అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. సూర్యాపేటలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. "జ్యువెలరీ షాపులో ఐదుగురు నిందితులు 2.05కిలోల బంగారం చోరీ చేసినట్లు గుర్తించాం. వీరిలో ముగ్గురు నేపాల్ దేశస్థులు. ఇద్దరు ఝార?ండ్‌కు చెందిన వారు. నిందితులు షాపునకు సమీపంలో ఇల్లు అద్దెకు తీసుకొని రెక్కీ నిర్వహించారు. ఈ కేసులో ఓ మహిళను అరెస్ట్ చేశాం. ఆమె నుంచి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నాం. నిందితుల చోరీకి ఆ మహిళ సహకరించింది. చోరీ చేసిన బంగారం హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తూ సూర్యాపేట బస్టాండ్‌లో ఆమె పట్టుబడింది. నిందితులను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం" అని ఎస్పీ తెలిపారు.





02

## రాష్ట్రాన్ని బద్నాం చేయొద్దు..కేంద్రాన్ని విజ్ఞప్తి చేసినా యూరియా సరఫరా లేదు: మంత్రి తుమ్మల

హైదరాబాద్:
కేంద్ర ప్రభుత్వంపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.అలాట్ మెంట్ చేసిన యూరియాను కేంద్రం సకాలంలో అందించడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసినా యూరియా అందించడం లేదన్నారు.యూరియా విషయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. రైతాంగం పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనం వీడాలన్నారు.

# సంపాదకీయం

## వాదం - అనువాదం



స్వతంత్ర రచయితా, అనువాదకుడా - ఎవరు గొప్ప అని ప్రశ్నిస్తేబీ ఎవరైనా స్వతంత్ర రచయితే నంటారు, రచయిత లేకుండా అనువాదకుడు ఉండనే ఉండడు కనుక ఎప్పుడైనా స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానం. 'అనువాద' మనడంలోనే ఆ సూచన ఉంది. 'ఒకరు చెప్పిన దానిని వేరొక భాషలో తిరిగి చెప్పడ'మని ఆ మాటకు వ్యుత్పత్త్యర్థం. క్రియలో చూస్తే, అనువాదకుడు స్వతంత్ర రచయితకు సమవుజ్జీ అనే కాక, కొన్ని విషయాల్లో అతణ్ణి మించగలడని కూడా అనిపిస్తుంది. అయినాసరే, మూల రచనను అందించిన స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానమూ, అనువాదకుడిది ద్వితీయస్థానమేనంటారాబీ అనువాదకుడిది మరీ తక్కువ స్థానమేమీ కాదని గుర్తిస్తే చాలు! స్వతంత్ర రచనా, అనువాదమూ సృష్టీ, పునఃసృష్టి లాంటివి. సృష్టి గొప్పదా, పునఃసృష్టి గొప్పదా అంటేబీ దేని గొప్ప, దేని కష్టాలు, దేని సౌలభ్యాలు దానికే ఉన్నాయి. సృష్టిలో సృజనశక్తి కీలకమవుతుంది కనుక ఆ మేరకు దాని స్థానం దానిదే, ఎంతైనా అనువాదం అనుస్రృజన మాత్రమే. అయితే సృష్టిలో ఉన్న ఒక సౌలభ్యమేమిటంటే, అది ఇంకొకదాన్ని అనుసరించాల్సిన అవసరం లేదు కనుక, ఏది ఎలా ఉండాలో, ఎంతవరకు ఉండాలో నిర్ణయించుకునే అపరిమిత స్వేచ్ఛ దాని కుంటుంది. అనువాదకునికి లేనిదదేబీ మూలరచన విధించిన హద్దులకు లోబడే తన అనుకృతిని తీర్చి ఒప్పించి మెప్పించవలసిందే. ఆ కోణంలో, అనువాదమనేది నెత్తిమీద కలశాలను పెట్టుకుని, పళ్ళెం అంచుల మీద చేసే నృత్య విశేషం లాంటిదైతే, మూలరచన నిర్నిబంధ, స్వేచ్ఛానర్తనం. అనువాదమంటే ఒక భాష నుంచి ఇంకొక భాషలోకి తేవడమే కదా అనుకుంటాంబీ అందుకూ కొంత నేర్పూ, శ్రమా అవసరమే కానీ, ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ దానిని మరింత సులభ తరం చేసిందని కూడా అనుకుంటున్నాం. అయితే, అనువాదమంటే కేవలం భాషానువాదమే కాదన్న సంగతి అనువాదంలోకి తలదూర్చితేనే అర్థమవుతుంది. భాషానువాదం పైకి కనిపించే తొలిమెట్టు మాత్రమేబీ దానికి పైన కనిపించని మెట్లు చాలా ఉంటాయి. వాటిని కూడా మనోనేత్రంతో దర్శించి వాటి మీదుగా తన అనుకృతిని చివరి మెట్టు దాకా ఒడుపుగా నడిపించి మూలాన్ని మరిపించడంలోనే అనువాదకుడి ప్రతిభ పండుతుంది. అంటే, అతను భాషనే కాక మూలరచయిత శైలీ, శిల్పం, భావం సహా సమస్త రచనాంగాలనూ అనువదిస్తాడుబీ అంతిమంగా మూలరచయిత హృదయాన్నీ, మేధనూ అనువదిస్తాడుబీ అలా తనే మూల రచయిత అయి పోతాడు. ఇది మాంత్రికులు చెప్పే పరకాయ ప్రవేశానికేమాత్రం తక్కువ కాదు. ఎంత కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చినా ఈ సహజ మేధకు ప్రత్యామ్నాయమవుతుందా అన్నది సందేహమే.

ఇంతకీ సారాంశమేమిటంటే, మూల రచయితది ఏకపాత్రాభినయమైతే, అనువాదకుడిది ద్విపాత్రాభినయంబీ అతని(లేదా ఆమె)లో అనువాదకుడు, మూల రచయితా ఇద్దరూ ఉంటారన్న మాట. అలా చూసినప్పుడు ప్రతిభలో అనువాదకుడు మూల రచయితకు దాదాపు సమానుడవుతాడుబీ అదే అతను పడే పరిశ్రమకు వస్తే, అది ద్విగుణితమూ, త్రిగుణితమూ కూడా అవుతుంది. ఆ విధంగా, స్వతంత్ర రచయిత ప్రథమ గణ్యుడే కానీ, అనువాదకుడు అగస్త్య భ్రాతేమీ కాదు.

ఆధునిక కాలానికి వస్తే, దేశీయంగా, విదేశీయంగా కూడా బహు భాషా సాహిత్యాలు, సాహిత్య ప్రక్రియలతో పరిచయం పెరిగి, అనువాద రంగం బహుముఖాలుగా అభివృద్ధి చెందడం చూస్తు న్నాం. కాకపోతే, అనువాదంలో మెళకువలు, ప్రమాణాలు, ఎదుర్కొనే క్లిష్టతా మొదలైన విష యాల్లో ప్రాచీనులు, ఆధునికుల అవగాహనలో పెద్ద తేడా లేకపోవడం ఒక విధంగా ఆశ్చర్యకరమే.

అసలు తెలుగు సాహిత్యం నన్నయ భారతానువాదంతో ప్రారంభమవడమే ఒక విశేషమనుకుంటే, అనువాదంలోని క్లేశాన్ని గుర్తించి చెప్పిన తొలి అనువాదకుడు కూడా నన్నయే కావడం మరో విశేషం. అనువాదమంటే కేవలం భాషానువాదం కాదు కనుకనే, 'గహనమైన అర్థాలనే జలాలతో నిండిన భారతమనే మహాసముద్రాన్ని చివరిదాకా ఈదడం బ్రహ్మకైనా సాధ్యమవుతుందా? అయినా నాకు చేతనైన మేరకు ప్రయత్నిస్తా'నని చెప్పుకుని ముందే జాగ్రత్తపడతాడు.

భట్ట హర్షుని 'నైషధ' కావ్యాన్ని 'శృంగార నైషధము' పేరిట అనువదిస్తూ శ్రీనాథుడు నిర్దేశించిన ప్రమాణాలు త్రికాలాలలోనూ శిరోధార్యాలే. 'శబ్దాన్ని అనుసరించి, అభి ప్రాయాన్ని గుర్తించి, భావాన్ని ఉపలక్షించి, రసాన్ని పోషించి, అలంకారాన్ని భూషించి, ఔచిత్యాన్ని ఆదరించి, అనౌచిత్యాన్ని పరిహరించి మూలానుసారంగా రచిస్తా'నంటాడాయన.

అలా 'మూలానుసారంగా' అనువదించడం కూడా ఒక సార్వకాలికమైన ప్రాథమిక విధేనను కుంటే, 'స్వేచ్ఛానువాదం', 'సంక్షిప్తానువాద' మనేవి మూలాతిక్రమణలే కావచ్చుబీ సరే, అది వేరే ముచ్చట. ఏ రెండు భాషల నిర్మాణమూ ఒకేలా ఉండాలని లేదు కనుక ఒక్కోసారి మూలం నుంచి పక్కకు జరగడమూ అనివార్యమవుతుంది, నిజమే కానీ, అలాంటివి మినహాయింపులు మాత్రమే, నిబంధన మాత్రం మూలానుసరణమే! అసలు దేనికైనా తప్పనిసరి ముడిసరకు ప్రతిభే అనుకున్న ప్పుడు స్వతంత్రమా, అనువాదమా అన్న చర్చ పక్కకు తప్పుకుని అనువాదమే స్వతంత్ర రచన లానూ భాసించవచ్చు.

# పోషకాల 'పుట్ట' గొడుగులు


**- సమతుల్య ఆహారమే కాక ఆరోగ్యం కూడా..**

**గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో సంప్రదాయ ఆహారంగా వాడుక**

కరకగూడెం: వర్షాకాలం ప్రారంభం కాగానే అటవీ ప్రాంతంలో పుట్టగొడుగులు పెరుగుతుంటాయి. గ్రామాల్లో మొలిచే పుట్టగొడుగులతో పోలిస్తే అటవీ ప్రాంతంలో పెరిగేవి గిరిజన, ఆదివాసీల ఆహారంలో ఏళ్లుగా భాగమవుతున్నాయి. అంతేకాక వీటి అమ్మకం ద్వారా గిరిజనులు ఆర్థిక వనరుగా ఉపయోగించుకుంటున్నారు. గిరిజన, ఆదివాసీలు పుట్టగొడుగులను సేకరించి చిన్న కట్ట రూ.50కి, కేజీ రూ.500%-%రూ.700 వరకు ప్రాంతాల ఆధారంగా విక్రయిస్తుంటారు. ఏటా ఈ సీజన్‌లో మాత్రమే దొరికేవి కావడంతో ఆదరణ కూడా బాగుంటోంది.

**పుట్టగొడుగుల రకాలు.. గుర్తింపు**

గిరిజన ప్రాంతాల్లో తెల్ల, నల్ల పుట్టగొడుగులు కనిపిస్తాయి. అయితే, ఇందులో తినదగినవే కాక విషపూరితమైనవి కూడా ఉంటాయి. వీటి మధ్య తేడాను గుర్తించే పరిజ్ఞానం గిరిజనులకు అనాదిగా వస్తుండటంతో సులువుగానే సేకరిస్తుంటారు. పుట్టగొడుగుల రంగు, ఆకారం, వానే కాక అవి పెరిగిన ప్రదేశం ఆధారంగా తినదగినవా, విషపూరితమైనవా అన్నది గుర్తిస్తారు.



తేమతో కూడిన వాతావరణంలో చెట్ల మొదళ్ల వద్ద, కుళ్లిన కలపపై లేదా మట్టిలో మొలి చే పుట్టగొడుగులను జాగ్రత్తగా సేకరిస్తారు. వీటితో కూ ర, పులుసులు, వేపుళ్లు, కొన్ని ప్రాంతాల్లో పచ్చళ్లు చేసుకుంటుండగా.. ఎక్కువగా సేకరిస్తే సమీప సంతలు, పట్టణాల్లో అమ్ముతుంటారు.

**పోషకాల పవర్‌హౌస్**

పుట్టగొడుగులు రుచికరమైనవే కాకుండా, ప్రొటీన్లు, విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ బీ, డీ,), సెలీనియం, కాపర్, పొటాషియం వంటి ఖనిజాలే కాక ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. పుట్టగొడుగులలో ఉండే కొన్ని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడతాయి. తద్వారా వర్షాకాలంలో వచ్చే జ్వరాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుందని నమ్ముతారు. అలాగే కొన్ని రకాల పుట్టగొడుగులను సంప్రదాయ వైద్యంలో ఔషధాలుగానూ వినియోగిస్తారు.

**ఏటా ఎదురుచూస్తాం..**

వర్షాకాలం వస్తుందంటే పుట్టగొడుగుల కోసం ఎదురుచూస్తాం. అడవిలోకి వెళ్లి సేకరించడం అలవాటు. వీటితో వండిన కూర రుచిగా ఉంటుంది. అందుకే చిన్నాపెద్దలు ఇష్టంగా తింటారు. ఎక్కువగా దొరికినప్పుడు అమ్ముకోవడం ద్వారా కాస్త డబ్బులు కూడా వస్తాయి. - సావిత్రి, మొగిలితోగు గ్రామస్తురాలు

**చిన్నప్పటి నుంచి తింటూనే ఉన్నాం..**

చిన్నప్పటి నుంచి పుట్టగొడుగులు తింటున్నాం. ఏది తినాలి, ఏది విషపూరితమైనదో పెద్దల ద్వారా తెలుసుకున్నాం. వర్షాకాలంలో తినడానికే కాక అమ్ముతూ ఎంతో కొంత సంపాదిస్తాం. అడవిలో సహజంగా దొరికేది కావడంతో మాకు బలాన్ని ఇస్తుందని తప్పక తింటాం. - సమ్మయ్య, రేగళ్ల గ్రామస్తుడు

**ఆరోగ్యానికి ఎంతో మేలు**

పుట్టగొడుగుల్లో ప్రొటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. రోగనిరోధక శక్తి పెంచడం, వర్షాకాలంలో ఇన్ఫెక్షన్ల కట్టడికి ఉపయోగపడతాయి. ఇందులో ఏవి తినదగ్గవో సరిగ్గా గుర్తించకపోతే ప్రాణాంతకం అవుతాయి. అందుకే ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి.

## రాష్ట్రాన్ని బద్నాం చేయొద్దు..కేంద్రాన్ని విజ్ఞప్తి చేసినా యూరియా సరఫరా లేదు: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

యూరియా సరఫరాపై కేంద్రంతో ఏప్రిల్ నుంచి అనేక దఫాలుగా చర్చించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలన్నారు. ఇప్పటికే జూన్, జూలై నెలల్లో యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాకు లేఖ లేఖ రాశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో తుమ్మ మాట్లాడుతూ.. 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారన్నారు.జూన్లో 45 శాతం లోటు ఉందని తెలిపారు. కేంద్రం ప్రకటనలకు, సరఫరాకు చాలా తేడా ఉందని చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు రామచందర్రావుకు కూడా లేఖ రాసినట్లు చెప్పారు. రాష్ట్రప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు రైతులకు అన్యాయం చేయొద్దని సూచించారు. యూరియా సరఫరాకు రాష్ట్ర బీజేపీ నేతలు బాధ్యత తీసుకోవాలన్నారు.

## మాపై కోపముంటే జైల్లో పెట్టండి.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు

మొదటిపేజీ తరువాయి

"సీఎం రేవంత్‌రెడ్డి.. మాపై కోపం ఉంటే జైల్లో పెట్టండి.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు"అని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆదివారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. సాంబార్‌లో కూడా పురుగులు వస్తున్నాయని విద్యార్థినులు చెబుతున్నారన్నారు.

"గురుకులాల్లో మెనూ ప్రకారం తిండి పెట్టట్లేదు. రేవంత్‌రెడ్డి నుంచి మాటలు కాదు.. చేతలు కావాలి. ఈ సారి కలుషిత ఆహారం కేసులు వస్తే చర్యలు తీసుకుంటానని సీఎం అన్నారు. సీఎం మాటలు అధికారులు వినట్లేదా? దిల్లీకి వెళ్లడానికి ఆయనకు సమయం ఉంటుంది. విద్యార్థుల సమస్యలపై చర్చించడానికి లేదా? ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చించాలి. మానవహక్కుల కమిషన్, హైకోర్టు ఈ ఘటనల్ని సుమోటోగా తీసుకోవాలి. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది"అని హరీశ్‌రావు అన్నారు.

## యూరియా విషయంలో ఆందోళన వద్దు

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు రెండో వారంలో చేపపిల్లల పంపిణీ చేపడతామని, చెరువు గట్లపై వాటిలో పెంచే చేపపిల్లల వివరాలను ఉంచుతామని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూశాఖలో అవకతవకలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రులు, వసతిగృహాల పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ఓ ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతినెలా వాటిని సందర్శించి నివేదికలు అందించాలన్నారు. సమీక్షలో ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఉభయ జిల్లాల ఎమ్మెల్యేలు, అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వా విజయబాబు, ఉభయ జిల్లాల ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, అధికారులు పాల్గొన్నారు.

## మా పార్టీలో ఎడబాటు లేదు.. - తడబాటు లేదు'

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 6న వరంగల్ లో పెద్దఎత్తున జాగృతి వార్షికోత్సవాలు జరుగుతాయి. ఆ రోజే తెలంగాణ జాగృతి శాఖలను ప్రకటిస్తాం, బీఆర్ఎస్ పార్టీలో ఎడబాటు లేదు.. తడబాటు లేదు. జాగృతిని బలోపేతం చేయడమే మా లక్ష్యం. అన్ని చోట్ల తెలంగాణ జాగృతిని బలోపేతం చేసేందుకుఉ కార్యచరణ రూపొందిస్తున్నాం' అని తెలిపారు.

# ప్రియురాలి స్కూటీకి జీపీఎస్ ట్రాకర్

**- తేజేశ్వర్ హత్య కేసులో మరో ట్విస్ట్ వెలుగులోకి..!**

**- సాంకేతిక పరిజ్ఞానంతో తిరుమలరావు పథక రచన**

**- రెండోరోజు కొనసాగిన విచారణ**



ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో ఆదివారం మరో ట్విస్ట్ వెలుగు చూసింది. ఏ%-%1 తిరుమలరావు, ఏ%-%2 ఐశ్వర్య అలియాస్ సహస్రలను రెండోరోజూ సీఐ శ్రీను విచారించారు. కర్నూలు జిల్లాలో ఉన్న సన్నిహిత పరిచయంలోనే తిరుమలరావు తన ప్రియురాలిపై విపరీతమైన వ్యామోహంతో నిత్యం నిఘా నీడలో ఉండేలా పథక రచన చేశాడు. ఆమె ఎక్కడ ఉంటుంది.. ఎక్కడకు వెళుతుంది..ఇంటికి ఎప్పుడు వస్తుంది.. ఇలా అన్ని విషయాలు తెలుసుకునేందుకు కొన్ని నెలల క్రితం ఐశ్వర్యకు బహుమతిగా అందించిన స్కూటీకి జీపీఎస్ ట్రాకర్‌ను అమర్చినట్టు విచారణలో వెల్లడించినట్టు సమాచారం.

అయితే జీపీఎస్ ట్రాకర్ అమర్చిన విషయం ఇప్పటి వరకు ఐశ్వర్యకు తెలియదని చెప్పినట్టు తెలిసింది. తేజేశ్వర్‌తో ఐశ్వర్యకు నిశ్చితార్థమైన రెండురోజులకే తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని తిరుమలరావుతో చెప్పడంతో.. బెంగళూరులో ఉంటున్న తన బంధువుల ఇంటికి పంపించాడు. ఈ క్రమంలో కర్నూలులోని నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఐశ్వర్య కనిపించడం లేదని ఆమె కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు.

ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని ఆమె బెంగళూరులో ఉన్నట్టు గుర్తించి.. వారి బంధువులకు అప్పగించారని విచారణలో బహిర్గతమైందని తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంపై గద్వాల పోలీసులు అక్కడి పోలీసుల నుంచి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

**నిత్యం సాంకేతిక శోధన..**

తిరుమలరావు నిత్యం సాంకేతిక విషయ పరిజ్ఞానంతో ముందు నుంచి ఓ పథకంతో ఉండేవాడు. కేసు నుంచి తప్పించుకునేందుకు వివిధ అంశాలపై గూగుల్‌లో సెర్చ్ చేసి వ్యూహాత్మకంగా సాంకేతిక అంశాలనే అమలు చేశాడు. అయితే తేజేశ్వర్ మృతదేహంపై దాదాపు 9 కత్తిపోట్లు ఉన్నట్లు పోస్టుమార్టం నివేదికలో ఉంది. హత్య చేసిన నిందితుల రక్త నమూనాలు, తేజేశ్వర్ మృతదేహం నుంచి తీసిన ఎముకల నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించినట్టు సమాచారం.

**కీలక విషయాలపై ఆరా తీస్తున్నాం..**

తేజేశ్వర్ హత్య కేసులో కీలక విషయాలపై ఆరా తీస్తున్నాం. సాంకేతిక పరిజ్ఞానంతో తిరుమలరావు కేసు నుంచి బయటపడేందుకు నిత్యం గూగుల్ సెర్చ్ చేస్తుండేవాడు. వ్యతిరేకంగా ఉన్న వారి కదలికలను గుర్తించేందుకు జీపీఎస్ ట్రాకర్‌తో తెలుసుకునేవాడు. తేజేశ్వర్‌తో ఐశ్వర్య నిశ్చితార్థం తర్వాత కర్నూలు జిల్లాలోని పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు, తదితర విషయాలపై ఆరా తీస్తున్నాం. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తాం.

# కాంతిని గడ్డ కట్టించారు

మర్రి శంకరయ్య, అకాడమిస్ట్ హైద్రాబాద్

– సెకనుకు దాదాపుగా 3 లక్షల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఫోటాన్ల సమూహమైన కాంతిని ఇటలీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ పవియా, సీఎన్ఆర్ నానోటెక్ పరిశోధకులు.
– Italian Scientists కాంతిని గడ్డ కట్టించారు
– ఘనపదార్థంలా కనపడుతూనే ద్రవలక్షణాలుండే సూపర్‌సాలిడ్‌లా మార్చిన ఇటలీ శాస్త్రజ్ఞులు




క్వాంటం కంప్యూటర్లు, ఆప్టికల్ ప్రాసెసర్ల అభివృద్ధికి, వేగవంతమైన సమాచార వ్యవస్థల్లో కీలకం. సెకనుకు దాదాపుగా 3 లక్షల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఫోటాన్ల సమూహమైన కాంతిని ఇటలీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ పవియా, సీఎన్ఆర్ నానోటెక్ పరిశోధకులు గడ్డకట్టించారు. ఒక నిర్దిష్టమైన పద్ధతిలో ఏర్పాటు చేసిన అత్యంత శీతలమైన వాతావరణంలోకి (అణువాయువులోకి) పంపడం ద్వారా దాన్ని ఒక 'సూపర్ సాలిడ్'లా మార్చగలిగారు (పైకి గడ్డకట్టినట్టుగా కనిపిస్తూనే అంతర్గతంగా ద్రవలక్షణాలను కలిగి ఉండే పదార్థాలను క్వాంటం సిద్ధాంతంలో సూపర్ సాలిడ్స్ అంటారు). మామూలు సాలిడ్స్ (ఘనపదార్థాలు) వాటంతటవి కదలవు. కానీ, సూపర్ సాలిడ్స్ అలా కాదు. వాటిలోని కణాల ఆధారంగా.. తమ నిర్మాణంలో ఏ మార్పూ లేకుండా అవి అవి తమ దిశను, సాంద్రతను మార్చుకోగలవు. ఇలా కాంతిని నియంత్రించగలిగే టెక్నాలజీ అందుబాటులోకి వస్తే.. కాంతితో, అతి తక్కువ విద్యుత్తుతో పనిచేసే కంప్యూటర్లను అభివృద్ధి చేయవచ్చు. భవిష్యత్తులో మనం వాడే క్వాంటం కంప్యూటర్లు, ఆప్టికల్ ప్రాసెసర్లను ఈ టెక్నాలజీ ద్వారా తయారుచేయవచ్చు. ఫోటాన్లను నియంత్రించగలిగే శక్తి సంపూర్ణంగా అందుబాటులోకి వస్తే మనం ఊహించలేనంత వేగంతో డేటాను, అత్యంత సురక్షితంగా ప్రసారం చేయొచ్చు. కాంతి ఆధారిత సమాచార ప్రసార ఉపగ్రహ వ్యవస్థలను అభివృద్ధి చేయొచ్చు. కాంతిలో డేటానూ భద్రపరచవచ్చు. 'ఆప్టికల్ మెమొరీ చిప్స్' వంటి అద్భుతమైన పరిజ్ఞానాలను భవిష్యత్తులో రూపొందించడానికి ఇదొక కీలకమైన ముందడుగు. అవి ప్రస్తుతం మనం వాడే హార్డ్ డిస్క్ డ్రైవ్‌ల కన్నా కొన్ని వేల రెట్లు వేగంతో పనిచేస్తాయి. మెడికల్ ఇమేజింగ్ (అంటే ఎక్స్‌రేల వంటివి), అంతరిక్ష రహస్యాల అన్వేషణలో ఈ పరిజ్ఞానం కీలకంగా ఉపయోగపడుతుంది.

# ముస్లింల ఓట్ల కోసం కమ్యూనిస్టుల పాత నాటకం

– ఇది దేశభక్తి కాదు
– మార్క్సిస్ట్ పార్టీకి బాంబే హైకోర్టు మొట్టికాయలు

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్
గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్న ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించడానికి అనుమతి కోరుతూ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) దాఖలు చేసిన పిటిషన్‌ను జూలై 24న బాంబే హైకోర్టు తిరస్కరించింది. భారతదేశంలో తక్షణ శ్రద్ధకు అర్హమైన అనేక ముఖ్యమైన సమస్యలు ఉన్నాయని న్యాయమూర్తులు రవీంద్ర ఘుగే, గౌతమ్ అచరేకర్‌లతో కూడిన డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది. భారతదేశ వాస్తవాలకు దూరంగా ఉన్న అంతర్జాతీయ సంఘర్షణలలో జోక్యం చేసుకునే బదులు దేశీయ సమస్యలను పరిష్కరించడంపై రాజకీయ సంస్థలు దృష్టి పెట్టాలని కోర్టు వ్యాఖ్యానించింది.

– దేశ విదేశాంగ విధానాన్ని పక్షపాత అజెండాల ద్వారా నిర్దేశించలేమని ఎత్తి చూపుతూ, అటువంటి నిరసనల దౌత్యపరమైన చిక్కుల గురించి




హెచ్చరించింది.

మన దేశంలోనే అనేక సమస్యలు ఉన్నాయి. ఇలాంటివి మనకు వద్దు. మీరు వాటిపై కాదు, దేశం బయట వేల మైళ్ల దూరంలో జరుగుతున్న దానిపై నిరసన తెలుపుతున్నారు. ముందు మన దేశాన్ని చూడండి. దేశభక్తులుగా ఉండండి. ఇది దేశభక్తి కాదు. అని కోర్టు వ్యాఖ్యానించింది.

జూన్ 17న ఆజాద్ మైదాన్‌లో ఆల్ ఇండియా సాలిడారిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి అనుమతి నిరాకరించాలన్న ముంబై పోలీసుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ పిటిషన్ దాఖలైంది.

– జాతీయ బాధ్యత అవసరాన్ని నొక్కి చెబుతూ పోలీసుల వైఖరిని కోర్టు సమర్థించింది

CPI (M) నిరసనను నిర్వహించడానికి చేసిన ప్రయత్నం బూటకమని రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇది గాజా ప్రజల పట్ల నిజమైన ఆందోళన కాదని, 2026లో కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ముస్లింల ఓట్ల సాధనకు ప్రయత్నమని విమర్శలు వినబడుతున్నాయి. ముస్లింల మద్దతును ఏకీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న CPI (M) తన వ్యూహంలో భాగంగా ఈ పిటిషన్ వేసిందని, విదేశీ సంక్షోభాన్ని ఉపయోగించుకుని భారతదేశంలోని ముస్లిం ఓటర్లను సంతృప్తి పరచడానికి సిపిఐ (ఎం) కాలం చెల్లిన రాజకీయ చర్య పద్ధతులను ఇంకా ఆచరిస్తున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాంబే హైకోర్టు ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో ఆ వ్యూహానికి ఇప్పుడు గణనీయమైన న్యాయపరమైన దెబ్బ తగిలింది. కమ్యూనిస్టు పార్టీలు భారతదేశ ప్రయోజనాల పట్ల స్పందిస్తే బాగుంటుంది అని ప్రత్యర్థులు అంటున్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి
పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ రాజకీయ పద్మశాలి ఐక్యత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన ద్వారా పద్మశాలీలు రాజకీయంగా ఎదగడం సాధ్యం



అవుతుందన్నారు. ఇతర కులాల నాయకులు వచ్చి పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి, ఏకం కావాలి అని చెప్పడం బాగాలేదని చాలామంది పద్మశాలి కుల సభ్యులు పెదవి విరుస్తున్నారు. పద్మశాలీలు రాజకీయ ఆటుపోట్లు తట్టుకుంటూ నాయకత్వ ప్రతిభ అలవర్చుకోవాలని, ఇతరులు చెబితే నాయకత్వం రాదని, రాజ్యం వీరభోజ్యం అనే విషయం మరచిపోతే ఎప్పటికీ నాయకులుగా తయారుకాలేరని నిట్టూర్పు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై కోరుట్ల పోలీస్ అవగాహన సదస్సు



కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్
సైబర్ నేరాలపై కోరుట్ల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోజురోజుకు సైబార్ నేరాలు పెరిగిపోతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు సైబర్ వలలో పడకుండా జాగ్రత్త పడాలని, ఫోన్లో వచ్చే ఎటువంటి లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. అలాగే ఎటువంటి ఫోన్స్ నుంచి గాని ఓటీపీ గాని ఇతర వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు.

## ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటండి




కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి
మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల కేంద్రంలో కీసర గుట్టలో గ్రీన్ చాలెంజ్ లో భాగంగా ఆదివారం హరితహారం 8.0 ఎడిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీరాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ తో కలసి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మొక్కలు నాటారు. హరితహారం 8.0లోగో ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బర్దిపూర్ లో పారిశుధ్య నిర్లక్ష్యం



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి
ఇబ్రహీంపట్నం మండలం బర్దిపుర్‌లో పారిశుధ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని మాజీ సర్పంచ్ సంగం సాగర్ ఆదివారం విమర్శించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి, డ్రైనేజ్ లేమితో గ్రామాలు అనారోగ్యకరంగా మారాయని, సీజనల్ వ్యాధులు పెరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. పంచాయతీలకు నిధులివ్వక ప్రభుత్వమే దీనికి కారణమని విమర్శించారు.

## ఆల్ ఇండియా కరాటే పోటీలో సత్తా చాటిన ఇబ్రహీంపట్నం విద్యార్థులు



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి
తమిళనాడులోని పాండిచ్చేరీలో జరిగిన ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం నుంచి మాస్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొన్నారు. కుంట మధుశాలిని గౌడ్ అండర్ 21 విభాగంలో ప్రథమ స్థానం, దండిక వికాస్ అండర్ 12 విభాగంలో ద్వితీయ స్థానం పొందారు. విజేతలకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి
పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ రాజకీయ పద్మశాలి ఐక్యత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన ద్వారా పద్మశాలీలు రాజకీయంగా ఎదగడం సాధ్యం అవుతుందన్నారు. ఇతర కులాల నాయకులు వచ్చి పద్మశాలీలు ఏకం కావాలి అని చెప్పడం బాగాలేదని చాలామంది పద్మశాలి కుల సభ్యులు పెదవి విరుస్తున్నారు. పద్మశాలీలు రాజాకీయ నాయకత్వ ప్రతిభ అలవర్చుకోవాలని, ఇతరులు చెబితే నాయకత్వం రాదని, రాజ్యం వీరభోజ్యం అని సామెతలు జ్ఞాపకం చేసుకుంటున్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి
మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. శనివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళ శక్తి గ్రూపులచే ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను మున్సిపల్ కమిషనర్ జ్యోతితో కలిసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సందర్శించారు. స్టాళ్లలో ఏర్పాటు చేసిన పలు వంటకాలను ఆమె పరిశీలించారు.

## పోక్సో కేసులను సామాజిక కోణంలో చూడాలి

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్:
మహిళా వేదింపుల కేసులను సామాజిక సమస్యగా చూసి, త్వరితగతిన పరిష్కరించాలని హైకోర్టు న్యాయమూర్తులు అభినందన్ కుమార్ శావ్లీ, విజయసేన్ రెడ్డి న్యాయవాదులకు సూచించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వేలీ కోర్టు ప్రాంగణం నుంచి మేడ్చల్ కోర్టు ప్రాంగణానికి తరలించిన 8వ ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్, 10వ అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు భవనాలను వారు శనివారం ప్రారంభించారు.



# సీ.యస్.ఐ. సెయింట్ మేరీస్ అనుబంధల సంఘాల ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలకు వినతి

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి**
సీ.యస్.ఐ. సెయింట్ మేరీస్ మరియు అనుబంధ సంఘాలచే కొనబడిన య.4.20 కుంటల అత్యవసర బరియల్ గ్రౌండ్ భూస్థలాన్ని సి ఎస్ ఐ టి ఏ డోర్నకల్ డయాసిస్ సంస్థ పేరుమీద రెగ్యులరైజ్ చేసి చట్టభద్రత కల్పించవలసినదిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందించారు . సర్వే నెం.408/1/17, 408/1/18 ధంసలాపురం రెవెన్యూ గ్రామం కొత్తగూడెం గ్రామం ఉన్న ల్యాండ్ సీ.యస్.ఐ. సెయింట్ మేరీస్ మరియు అనుబంధ సంఘాలచే కొనబడిన ఎకరం 4.20 కుంటల అత్యవసర బరియల్ గ్రౌండ్ భూస్థలాన్ని సి ఎస్ ఐ టి ఏ డోర్నకల్ డయాసిస్ సంస్థ పేరుమీద రెగ్యులరైజ్ చేసి చట్టభద్రత కల్పించవలసినదిగా మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందించారు . సర్వే నెం.408/1/17 , 408/1/18 ధంసలాపురం రెవెన్యూ గ్రామం కొత్తగూడెం గ్రామం ఉన్న ల్యాండ్ ను అన్ని అనుమతులతో మాకు ఇచ్చే విధంగా చూడాలని కోరారు . 125 సంవత్సరముల చరిత్ర కలిగిన మా సెయింట్ మేరీస్ చర్చ్ నాటి నుండి నేటివరకు ఆధ్యాత్మిక జీవన స్రవంతిలోను , సామాజిక , విద్యా , వైద్య పరంగా బడుగు , బలహీన పేద వర్గాల వారికి కుల , మత రహితముగా సేవలు అందిస్తూ ఉన్నది . ఈ మా సెయింట్ మేరీస్ సుమారుగా (7) అనుబంధ సంఘాలు ఉన్నవి . మా సంఘ ప్రజలు సుమారుగా 20 నుంచి 30 వేలమందికి పైగా ఖమ్మం పట్టణములో నివసిస్తున్నారు . ప్రస్తుతం పాత యస్.పి. ఆఫీస్ ప్రక్కనే పాత సమాధుల దొడ్డి స్థలం పూర్తిగా నిండిపోయినది . ఈ కారణంగా ప్రస్తుతం ఎవరైనా మరణిస్తే ఉన్న సమాధులనే త్రవ్వి అందులోనే పూడ్చిపెట్టవలసిన దౌర్భాగ్యస్థితి వచ్చినది . మా అవసరాలను గత ప్రభుత్వానికి ఎన్నిమార్లు భూస్థలకేటాయింపుకై విజ్ఞప్తి చేసిన మా ప్రయత్నము నిష్ప్రయోజనమైనది . ఇట్టి పరిస్థితిలో (7) అనుబంద సంఘాల సభ్యులమైన మేము మీకు తెలియజేస్తున్నాము . అక్కడ సర్వే నెంబర్ లో ఉన్న మా భూమిని రూ.61,00,000/- (అక్షరాల 60 ఒక లక్ష రూపాయలు) లతో అల్లీపురం కొత్తగూడెం గ్రామ సరిహద్దులలో చెల్లించి కొనడం జరిగినది . అట్టి మా స్థలములో మా సంఘ ప్రజల అత్యవసరమైన బరియల్ గ్రౌండ్ (సమాధుల స్థలం)తో పాటుగా , ఆధ్యాత్మిక జీవన ఎదుగుదలకు మరియు సామాజిక సేవ అవసరాల దృష్ట్యా పైన తెలిపాము . స్థలములో ప్రార్ధనా మందిరము , వృద్యుల ఆశ్రమము , ఆర్ఫనైజ్ స్కూల్ కం హాస్టల్ నిర్మాణము నిర్మించతలపెట్టినాము కాని అట్టి మా స్థలములో కొంతమంది ఆక్రమించుకొని గుడిసెలు వేసుకోవడం జరిగింది . కావున దయవుంచి విచారణ చేపట్టి మేము కొనుగోలు చేసినటువంటి స్థలమును ఆక్రమణ దారుల నుండి విడిపించి మాకు సరిహద్దులు నిర్ణయించి , అట్టి స్థలమునకు కాంపౌండ్ వాల్ నిర్మించుకునే విధంగా చేయాలని కోరారు . దీనికి మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి కాంపౌండ్ వాల్ నిర్మాణం చెయ్యడానికి కలెక్టర్ కు రిఫర్ చేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ. అర్వపల్లి రమేష్ , బి శ్రీనివాస్ పాల్ , చిట్టి రాజు , దొడ్డ అశోక్ , పిల్లి విజయ పాల్ , జోసెఫ్ రామారావు , జయరాజు , మార్టిన్ జైపాల్ , జాన్సన్ , వెంకటరత్నం , బుడిగ పాల్ , పాకలపాటి వినయ్ కుమార్ , పాకలపాటి సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు .

## వేములవాడ దేవస్థానంలో వనమహోత్సవం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా మొక్కల నాటింపు

**వేములవాడ, కరపత్రం ప్రతినిధి**
దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గారి ఉత్తర్వుల మేరకు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం (27.07.2025) వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రాధాబాయి గారి ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది సముపార్జనంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా తిప్పాపురంలోని దేవస్థాన గోశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ శ్రీయుత సందీప్ కుమార్ ఝా గారు స్వయంగా వివిధ రకాల మొక్కలను నాటి వాతావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాబాయి గారు తో



పాటు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.
అలాగే కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, సహాయక ఇంజనీర్, సహాయ




కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు మరియు ఇతర దేవస్థానం సిబ్బంది విస్తృతంగా పాల్గొనడం విశేషం. మొక్కల వనరక్షణతోపాటు హరితవనం రూపుదిద్దుకునే దిశగా దేవస్థానం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని పలువురు పేర్కొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి దంపతులు



**ఖమ్మం కరపత్రం ప్రతినిధి**
ముస్తాఫ్ నగర్ స్థానిక 24వ డివిజన్ ముత్యాలమ్మ తల్లి





గుడి లో ముత్యాలమ్మ తల్లీ బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి దంపతులు పాల్గొని ప్రారంభించి అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి అందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , పిల్లాపాపలతో , పాడి పంటలతో , సిరి సంపదలతో మళ్లీ వచ్చే సంవత్సరం శ్రావణమాసం బోనాలు మీకు సమర్పించేలా చూడాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేక లక్ష్మణ్ , వరద వెంకన్న , పోలూరి నాగార్జున మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో అక్రమ సరోగసీ బిడ్డల అమ్మకపు ముఠా బట్టబయలు

**హైదరాబాద్, జూలై 27 కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో పెద్ద ఎత్తున అక్రమ సరోగసీ, బిడ్డల అమ్మకాలు జరుగుతున్నట్టు నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. క్లినిక్ యజమాని డాక్టర్ అట్లూరి నమ్రత మానవతా విలువలను తాకట్టు పెట్టి, అసలు తల్లిదండ్రుల నుంచి బిడ్డలను తీసుకొని, ఇతరులకు విక్రయించడమే కాకుండా, తప్పుడు డాక్యుమెంట్లు రూపొందించి మోసం చేసినట్టు విచారణలో వెల్లడైంది. 2024 ఆగస్టులో ఓ దంపతులు సంతాన సాఫల్యం కోసం సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను ఆశ్రయించారు. డాక్టర్ నమ్రత వారిని సరోగసీ కోసం ఒప్పించి, తొమ్మిది నెలల పాటు డబ్బులు వసూలు చేసింది. 2025 జూన్లో విశాఖపట్నంలో సరోగసీ తల్లి ద్వారా బాబు పుట్టాడు. డెలివరీ అనంతరం డబ్బులు తీసుకుని తప్పుడు జనన ధ్రువీకరణ పత్రం,



డీఎన్‌ఏ నివేదికలు ఇచ్చారు.
అయితే, బిడ్డ వారిది కాదనే అనుమానం రావడంతో అసలు డీఎన్‌ఏ పరీక్ష చేయించుకున్నారు. ఫలితంగా ఆ బాబు తాము ఇవ్విన వీర్యం, అండాలతో పుట్టలేదని స్పష్టమైంది. పోలీసులు విచారణ చేపట్టగా అసలు తల్లిదండ్రులు అసోం రాష్ట్రానికి చెందినవారని, డబ్బులు చెల్లించి వారివద్ద నుంచి బిడ్డను తీసుకున్నట్టు తేలింది.
దంపతులు ప్రశ్నించగా, ఎలాంటి ఆధారాలు ఇవ్వకుండా బెదిరించినట్టు తెలిసింది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో అసలు మోసం బయటపడింది. డాక్టర్ నమ్రత గతంలో కూడా పలు చోట్ల అక్రమంగా IVF చికిత్సలు నిర్వహించినట్టు విచారణలో తేలింది.
ఈ కేసులో ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఇద్దరు పరారీలో ఉన్నారు. క్లినిక్‌ను సీజ్ చేయడంతో పాటు, పెద్ద సంఖ్యలో వైద్య పరికరాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టైన నిందితులు:**

1. **డాక్టర్ అట్లూరి నమ్రత (64) – యాజమాని**
2. **పచ్చిపాల జయంత్ కృష్ణ (25) – కుమారుడు**
3. **సి. కళ్యాణి అచ్చయ్యమ్మ (40) – క్లినిక్ మేనేజర్**
4. **గొల్లమండల చెన్నరావు (37) – ల్యాబ్ టెక్నీషియన్**
5. **నార్గుల సదానందం (41) – గాంధీ ఆసుపత్రిలో అనస్థీషియా డాక్టర్**
6. **ధనశ్రీ సంతోషి (38) – అసోం నివాసి**
7. **మహమ్మద్ అలీ (38) – అసోం నివాసి**
8. **నస్రీన్ బేగం (25) – అలీ భార్య**

ఈ క్లినిక్‌పై గతంలో విశాఖపట్నం, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో పది పైగా కేసులు నమోదయ్యాయి. వైద్య ఆరోగ్యశాఖ ఈ సెంటర్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినప్పటికీ, డాక్టర్ నమ్రత మరో డాక్టర్ పేరుతో అక్రమంగా కొనసాగించినట్టు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోంది.

## తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సూచన మేరకు

### – పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రామసహాయం నరేష్ రెడ్డి గారు



**తిరుమలయపాలెం కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన వారికి అర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమలయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికీ చెందిన నిమ్మరబోయిన భద్రయ్య s/o రాములు గారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రామసహాయం నరేష్ రెడ్డి గారు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, మాజీ ఎంపిటిసిలు గొల్ల లింగయ్య, గుగ్గిళ్ళ అంబేద్కర్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్, జడల నగేష్, కృష్ణ, అనిల్, గుజ్జ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం

### రూ.10,000 విలువైన పరీక్షలు పూర్తిగా ఉచితం

**నరసరావుపేట, జూలై 27 కరపత్రం ప్రతినిధి**
నరసరావుపేటలో డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ ప్రాంగణంలో జూలై 28 సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరాన్ని పల్నాడు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.శిబిరంలో గుండె, కిడ్నీ, లివర్, జీర్ణకోశం, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, కీళ్ల సమస్యలు, విష జ్వరాలు, బీపీ, షుగర్ వంటి అనేక రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు లభిస్తాయి. లాప్రోస్కోపిక్ సర్జరీలపై సలహాలు కూడా అందిస్తారు.ఈ సందర్భంగా సీబీపీ, ఆర్‌బీఎస్, ఈసీజీ, టూ%-%డి ఎకో, నాజల్ ఎండోస్కోపీ, యూరిన్ టెస్ట్ వంటి రూ.10,000 విలువైన రక్తపరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నారు. అవసరమైన మందులనూ ఉచితంగా అందించనున్నారు.వైద్య శిబిరానికి వచ్చే వారు తమ పాత వైద్య రిపోర్టులు, ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావాల్సిందిగా నిర్వాహకులు సూచించారు.వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్:
**7386041724**

## త్రీ టౌన్ ప్రాంతం నుండి ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన రజకులు

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి**
ఆదివారం శ్రావణమాసం ముత్యాలమ్మ కి మొదటివారం రజకులు బోనాలు చెల్లించాలని ఆనవాయితీ మొదటి నుంచి పురాతన నుంచి వస్తుంది . దీనిలో భాగంగా ఖమ్మంలో రజకులు మాత్రమే ముందుగా పెట్టాలని ఉంది కాబట్టి ముత్యాలమ్మని రంగ రంగ



వైభవంగా బోనాలు చెల్లించారు . ఈ కార్యక్రమంలో మూడవ పట్టణం నుండి బాతరాజుకనకయ్య , సరిత అశ్విని , గంగి సిరితరాములు , శోభన్ , అశ్విని , ధనలక్ష్మి , భవాని , ప్రసాద్ , ఉపేందర్ , వెంకటేష్ , కార్తికేయ , హారిక తదితరులు పాల్గొన్నారు .